## GOVT.DEGREE COLLEGE MARIPEDA MAHABUBABAD DIST

## KAKATIYA UNIVERSITY

2022-23 (A.Y)

# మన ఊరు - మన చరిత్ర

గ్రామం : ఎల్లంపేట

మండలం : మరిపెడ

జిల్లా : మహబూబాబాద్

రాష్ట్రం : తెలంగాణ

అసెంబ్లీ : డోర్నకల్ నియోజకవర్గం

ఎం.పి : మహబూబాబాద్ నియోజకవర్గం

| S.NO | NAME OF THE STUDENT | FATHER NAME | COURSE | H.T. No |
|---|---|---|---|---|
| 01 | B. Rohit Kumar | Srinivas | B.A III Year | 470211003 |
| 02 | Banoth Ashok | Amru | B.A III Year | 470211002 |
| 03 | Midathapalli Umarani | Kondaiah | B.A III Year | 470211006 |
| 04 | Pilli Anil | Guravaiah | B.A III Year | 470211007 |
| 05 | Vadlakonda Sandeep | Sri Ramulu | B.A III Year | 470211202 |

**పర్య వేక్షణ అధికారులు:**

1. **M. NAGALAXMI, Lecturer in History.**
2. **G. LAKSHMA, Lecturer in Political Science.**

# భౌగోళిక నైసర్గిక స్వరూపం

| | | |
|---|---|---|
| లోకాలిటి పేరు | : | ఎల్లంపేట |
| మండలం | : | మరిపెడ |
| జిల్లా | : | మహబూబబాద్ |
| రాష్ట్రం | : | తెలంగాణ |
| అసెంబ్లీ | : | డోర్నకల్ నియోజకవర్గం |
| ఎం.పి | : | మహబూబబాద్ నియోజకవర్గం |

**మరిపెడ (7km) , ఉగ్గంపల్లి (5km) , పెద్ద నాగారం (7km)**
**జిన్యా తండా (5km) , బావోజి తండా (8km)**

- తూర్పు :- మరిపెడ (మండలం)
- పడమర :- దంతాలపల్లి (మండలం)
- ఉత్తరం :- చిన్న గూడూరు (మండలం)
- దక్షిణం :- నూతనకల్ (మండలం)

**జల వనరులు :**

ఈ ఎల్లంపేట గ్రామానికి

- ❖ కుంటలు-07
- ❖ చెరువులు -01
- ❖ వాగులు -01
- ❖ మంచినీటి బావులు-03.
- ❖ వ్యవసాయ బోర్లు- వ్యవసాయ బావులు గలవు

**వాటి వివరములు:**

1. ఎర్రకుంట
2. మావీళ్ళ కుంట
3. కాముని కుంట
4. తప్పాయి కుంట
5. సబ్బు కుంట
6. జమ్మి కుంట (దంజెర కుంట)

ఇట్టి కుంటల యందు కేవలం 2 మాత్రమే వాడుకలు ఉండి, మిగతా కుంటలు కనుమరుగైపోయాయి. ప్రస్తుతం వాడుకలో ఉన్న కుంటలు 1. మావిళ్ళ కుంట మరియు 2. జమ్మి కుంట

**1. మావిళ్ళ కుంట:** ప్రస్తుతం ఎల్లంపేట గ్రామానికి దక్షిణం వైపున ఉండి**,** ప్రజల పంట పొలాలకు ఈ నీరు ఉపయోగపడుతున్నది. (20 ఎకరాల 25 గుంటలకు నీరు అందిస్తుంది).

**2. జమ్మి కుంట:** ప్రస్తుతం వేరే గ్రామ పంచాయతి (బోట్యాతండా) పరిదిలో (నూతనంగ ఏర్పడిన గ్రామ పంచాయతి ) ఉండి, పాత ఉమ్మడి గ్రామ పంచాయతి ఎల్లంపేట గ్రామానికి తూర్పు ఈ శాన్య బాగం ఉన్నది. రైతుల పంట పొలాలకు నీరు అందిస్తుంది. (23 ఎకరాల 29 గుంటలు).

**పెద్ద చెరువు:** ఈ గ్రామానికి ఇది ఒకే ఒక్క పెద్ద చెరువు - దీని వైశాల్యము సుమారుగ 205 ఎకరాలలో విస్తరించి ఉన్నాది. ఈ యొక్క చెరువు పారకం 319 ఎకరాల 20 గుంటలు. సర్వేనెంబర్ -05 లో ఉన్నది.ఇట్టి చెరువును ఇద్దరు బ్రహ్మణులు త్రోవ్వించినారని లోకోక్తి. ఈ పెద్ద చెరువు గరిష్ట నీటి మట్టం 13 అడుగులు ఈ యెక్క చెరువును ఎల్లంబొట్లు, మల్లంబొట్లు. అను ఇద్దరు సదబ్రాహ్మణులు నిర్మించారు. కావున ఇట్టి చెరువును బాపని చెరువు అని పిలుస్తూ కాలక్రమేణ పెద్ద చెరువుగా పిలుస్తూ వచ్చుచున్నారు.దీనికి ఉదాహరణగా ఇట్టి చెరువు కట్టపైన ప్రతిష్ట చేసినటువంటి కట్ట మైసమ్మను, బాపని (బ్రాహ్మణ) మైసమ్మగా ప్రజలు (కొలుస్తారు) పూజలు నిర్వహిస్తారు. ఇచ్చట అనగా ఈ మైసమ్మ దగ్గర కేవలం, కొబ్బరికాయలు మాత్రమె కొట్టి పూజిస్తారు, ఆనాటి నుండి ఈ నాటి వరకు, మైసమ్మ దగ్గర కోల్లు, మేకలు, గొర్రెలు కోయడం నిషేదము.

ఈ చెరువు నిర్మాణ అనంతరము సుమారు ఏడు లేదా ఎనిమిది సంవత్సరాల వరకు వర్షాలు లేక ఈ చేరువులో నీరు లేక ఎల్లంపేట్ ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కోవడంతో చెరువు తవ్వించినటువంటి ఎల్లంబొట్లు, మల్లంబొట్లు వీరి పెద్దన్నాయ్య అయినటువంటి అన్నంబొట్లు ఈ యెక్క చెరువు కట్ట కొమ్ముమన పందిర్లు వేయించి అట్టి చలువ పందిర్ల క్రింద కూర్చోని గ్రామ పెద్దలైనటువంటి దొరలు, ముస్లన్లు, దేశముఖ్ లు, పండితులు, ప్రజల సమక్షంలో వేదపండితులతో, మహభారతం లోని "అరణ్యపురాణాన్ని పటించి, పాలు, చక్కెర/బెల్లంతో ప్రసాదం చేయించి చెరువులోని 2 పెద్ద బండారాల మీద పోయించే వారట అక్కడున్నటు వంటి వారందరు అట్టి ప్రసాదాన్ని తీసుకొని తినేవారట, అట్టి సమయంలో మబ్బులు కమ్మి వర్షం వచ్చిందని లోకోక్తి. ఈ మద్య కాలంలో అనగా నారా చంద్రబాబు పాలన లో వర్షాలు లేనందున చెరువు నిండలేదు. ఆ సమయం లో కూడా 'అరణ్యపర్వం' పటించి, వరదపాశం(ప్రసాదం) పోశారు. అప్పుదు మబ్బులు కమ్మి చిన్న, చిన్న వాన చినుకులు కురిశాయి. ఆ వారం పది రోజులలో విస్తారంగ వర్షాలు కురిసాయి. అట్టి పాయసం పోసిన రాలను, అన్నం బొట్లు గుండ్లు అని నేటికి పిలవ బడుచూ మనకి కనిపిస్తునే ఉన్నాయి.

**సేకరణ :** గ్రాదు పెద్దల నుండి స్వీకరించనైనది.

**వనరులు:**

1. గుట్టలు.
2. బంజరు భూములు.
3. బోరు బావులు/ బావులు.
4. వ్యవసాయ యోగ్యమైన భూములు.

మా గ్రామం లో రెండు గుట్టలు ఉన్నాయి: 1. చింతల చెరువుగుట్ట, 2. ఎనబాల బోడు (గుట్ట)

**1. చింతల చెరువుగుట్ట**: ఇది మా గ్రామానికి ఈశాన్య దిక్కున కలదు. చింతల చెరువు గుట్టకు ఆనుకొని 2 గ్రామాలు ఉండేవని, అవి నేరడాయి పాడు, శివపురపు పాడు అను నామాలతో పిలిచే వారని నానుడి. ఇట్టి గ్రామాలకు సంబందించిన ఆనవాళ్లు అనగా, రోల్లు, దొడ్డి కట్టుబడు రాళ్లు, రోడ్లు, దేవాలయం, **2006** వ సం॥ వరకు ఉన్నవి మరియు ఇట్టి గుట్టలో స్వాతంత్ర సమరయోధులు తలదాచుకొనే వరని నానుడి. రజాకార్లు వచ్చినప్పుడు (స్వాతంత్ర్యం రాకముందు) ఈ గుట్టకు చాలా మంది దాచుకొని రజాకార్లను గుట్టచుట్టు తరిమి కొట్టారని నానుడి. రాజాకార్ల సమయంలో రజాకార్లు ఇక్కడున్నటువంటి శివాలయాన్ని పూర్తిగ ధ్వంసం చేసినారని అట్టి ధ్వంసమైన శివాలయ శిధిలాల ఆనవాల్లు నేటికి కూడా కనిపించుచున్నది.\

**2. ఎనబాల బోడు (గుట్ట)**: ఇది గ్రామానికి ఉత్తర వాయువ్య దిక్కున కలదు. ఇది వ్యవసాయానికి అనువుగా ఉండి 6 ఎకరాలలో మాత్రమే బొడు ఉన్నదని తెలుసుకోవడం జరిగింది. నేటికి కూడా కనిపించుచున్నది. వీటి ప్రాముఖ్యత చాలా ఉన్నది. ఇక్కడ ఈ మధ్యనే ప్రభుత్వం విద్యా భవనాలకు సంబందించిన కట్టడాలు చేపట్టాలని సర్వే చేయడమైనది.

గ్రామం మొత్తం అనగా నివాసముంటున్నటువంటి కాలనీలు, పాఠశాలలు, ప్రభుత్వ భవనములు, వ్యవసాయ యోగ్యమయినటు భూమి, గుట్టలు, వాగులు, వంకలు, చెరువులు మొత్తం 4816. ఎకరాల విస్తీర్ణములో ఆవరించి ఉన్నది. ఇందులో గ్రామం సుమారు 120 ఎకరాలు , రోడ్లు 18 ఎకరాలు విస్తరించి ఉన్నాది.

**చారిత్రక అంశాలు:**

**1. గ్రామం ఎప్పుడు, ఎట్లా ఏర్పడింది.**

ఈ గ్రామం కాకతీయుల చక్రవర్తి ఐనటువంటి ప్రతాపరుద్రుని కాలం నాటిదని గ్రామ చరిత్ర తెలిసిన వయోవృద్ధులు చెప్పుకోనేటటువంటి వారు, అప్పటి కాలంలో కాకతీయులు పరిపాలించుచున్న రోజులలో మానుకోట తాలుకాలో నున్నటువంటి ఊర్లు ఎల్లంపేట గ్రామం ఏర్పాటు కాక ముందు మూడు ఊర్లు ఉండేవట. అవి. 1. అందనాల పహడ్, 2. ఏక్కిరాల పహాడ్, 3. నేరడాయి పహాడ్ దీనినే శివపురపు పహాడ్ అనిపిలిచేవారట. ఈ గ్రామాల యందు శిస్తు వసూలు కొరకు, వేద బ్రాహ్మణులు ఐనటు వంటి ఎల్లంబొట్లు, మల్లంబాంట్లు అనే ఇద్దరు అన్నాదమ్ములు, శిస్తూ వసూలుకు వచ్చి చాలా ఇబ్బంది పడేవారట. అప్పుడు. అందనాల పహాడ్ ప్రక్కన మంచి వాతావరణం, మైదాన ప్రాంతం ఉండి రాకు పోకలకు సులువుగ ఉండటం వలన, ఇక్కడ గ్రామాన్ని స్థాపించరని, అట్టి గ్రామం నకు యెల్లంబాట్లు అనే నామకరణం చేసినారు అని ప్రతీతి. వీరు పూజ చేయుటకు, గ్రామం లో ఒక మంచి శివాలయము నిర్మించి పూజలు చేసే వారని ప్రతీతి.

వీరు నిత్యం పూజ చేయుటకు (శివలింగమునకు పూజ కొరకు) ఒక బావిని కూడా త్రవించినారు. ఆయొక్క భావి నుండి జలము ను తెచ్చి ఆ యెక్క శివలింగమునకు పూజలు చేసేవారట. అట్టి బావికి శంభుని బావి అని పేరు కలదు, అట్టి బావి ఇప్పటికీ ఆనవాల్లతో కన్పిస్తుంది. అప్పుడు వారు నిర్మించినటు వంటి శివాలయము నేటికి శిథిలావస్థలో మనకు నేటికి కనిపించుచున్నది. ఈ శివాలయము మన మానుకోట, (ఇప్పుడు, కాలనుగుణంగ మహబూబాబాద్ గా మారినది.) కు వెళ్లే మెయిన్ రోడ్డుకు గ్రామ పంచాయతీ దగ్గరలోనే ఉన్నది. ఆనాటి యెల్లం బాట్లు గా ఉన్నా గ్రామం, కాలక్రమేణ పేరు మార్పుచేసుకొని నేటి యెల్లంపేట గా పిలువబడుచున్నది.

ఈ బ్రాహ్మణుల అనంతరం గ్రామం దొరల పరిపాలనలో దేశముఖుల చేతిలోకి వెళ్లిపోయింది. ఆ తరువాత ఈ గ్రామంలో గ్రామ పెద్దలు, ప్రజల సహకారంతో శ్రీమతి. దామిడి అచ్చక్క దొరసాని గారు మన గ్రామం ఐనటు వంటి యెల్లంపేట లో శ్రీ సీతారామ చంద్ర స్వామి ఆలయమును నిర్మించినారు. ఇట్టి ఆలయమునకు దూప, దీప నైవేద్యముల నిమిత్తం తన భూమిని 17- ఎకరాలు

శ్రీ సీతారామ చంద్ర స్వాముల వారి పేరున వ్రాయించి ఇచ్చినారు. ఇప్పటికిను అట్టి భూమి దేవస్థాన పరిదిలోనే కొంత మాగాణిపొలము, కొంత ఖుష్కి కలదు.

**Note:** పాత గ్రామాలైనటు వంటి అందనాల పహడ్. ఇప్పుడు మన పెద్ద చెరువు క్రింది ప్రక్కన అనగా భీమ్లాతండాకు వెల్లు దారిలో ఉండేదట ఇచ్చట మట్టి గాజులు తయారు చేసేవారని ప్రతీతి మరియు అ ప్రజలు పూజించుకున్నాటువంటి దేవుడి గుడి, నేటికి కూడా ఉండి, అట్టి గుడిని పాటిమీది ముత్యాలమ్మ తల్లి అని పిలుస్తూ పూజలు చేసుకొంటారు.

అలాగే పాత గ్రామమైనటువంటి నేరడాయి పహడ్. నేడు ఉన్నటువంటి చింతల చెరువు గుట్ట ప్రక్కన ఉండేదట అక్కడ కూడా ఒక శివాలయము ఉండేదట ఆ శివాలయము నేటికి శిధిలమై పోయి కన్పిస్తు ఉన్నది. మరియు అచ్చట ప్రజలు నివాసమున్నా ఇంటి గోడల శిధిలాలు రాజికొట్టాలు**,** పచ్చలు నూరుకొను రోడ్లు మొన్నటి వరకు అనగా, 2006 వ సంవత్సరముకు ఆనవాల్లు ఉన్నాయి. అట్టి రాల్లు, ఆనవాల్లు ఉన్న కట్టుబడి రాల్లు. ఇందిరమ్మ ఇండ్ల కోసం ట్రాక్టర్లతో తోలుకోవడం జరిగింది. ప్రస్తుతము. ఈ గ్రామములో సీతారామ చంద్ర స్వామి దేవాలయము కాక 6 దేవాలయములు ఉన్నవి. అవి

1. శ్రీ గంగమ్మతల్లి దేవాలయము - ఊరిచివర కట్ట దగ్గర ఉన్నది.
2. శ్రీ గుండారి మైసమ్మ తల్లి దేవాలయము - నాగారం గడ్డకు వెల్లు మార్గ మధ్యన రోడ్డు ప్రక్కన కలదు.
3. శ్రీ సవారు లచ్చమ్మ తల్లి దేవాలయము - ఇది SC కాలని యందు కలదు
4. శ్రీ కంఠ మహేశ్వర స్వామి దేవాలయం & వీసంపల్లి రోడ్డుకు వీరారం వెల్లు రోడ్డు మూల మీద కలదు
5. సెయింట్ పాల్ దేవాలయము – SC కాలనీ యందు కలదు.
6. J.L.M. చర్చ్ దేవాలయము - SC కాలని లోని Sub-station వెనకాల కలదు.

వీటితో పాటుగ, గ్రామం నడ్డి బొడ్డున. ఒక. ముస్లిమ్ దేవాలయము, మజీద్ కలదు. నూతనముగ, ఎల్లంపేట నుండి బంగ్లాకు వెళ్ళు మార్గం లో శ్రీ లక్ష్మి పారాబాయిల్డ్ రైస్ ఇండస్ట్రీ ముందు శ్రీ అమ్మావారి దేవాలయము నిర్మించబడినది.

శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయమునకు నిర్మించినటువంటి, తారీఖు, సంవత్సరము, మాసము, తిధులకు సంబందిచి శాసనము కలదు. అట్టి శాసనం కల్గినటు వంటి శిలా, రామాలయము ముందరనున్న రావి చెట్టు క్రింద ఉన్నాది. నేటికి కనిపించుచున్నది.

గ్రామం నందు. అన్ని కులాల వారు కలరు. కోమట్లు, (కమ్మలు) కాపులు, రెడ్లు, గౌడ్స్, మాదిగలు, మాలలు, కమ్మరులు, కుమ్మరులు, యాదవులు, ముదిరాజులు పద్మశాలీలు, మంగలివారు, చాకలి వారు, ఎరుకలివారు, విశ్వ బ్రాహ్మణులు, గిరిజనులంబాడీలు, మొదలగు అన్ని కులాల వారు ఉన్నారు.

చేతి వృత్తులు చేసే వారిలో. మంగలి వారు, చాకలివారు విశ్వబ్రాహ్మణులు, కుమ్మరి వారు,చెప్పులు కుట్టువారు, గొల్లవారు, కొందరు ఉండి కొద్ది కుటుంబమాత్రమే ఈ పనులు చేయుచున్నారు.

గ్రామంలో ముఖ్యంగ వరి పంట ఎక్కువగా పండించెదరు.ఇచ్చటి నుండి. వడ్లు కొనుగోలు చేసిన వ్యాపారస్తులు, అటి వడ్లను ఖమ్మం, సూర్యాపేట, వరంగల్ లలోని వివిధ మార్కెట్లకు ట్రాక్టర్లు, లారీల ద్వారా తరలిస్తూ ఉంటారు.

ఈ మధ్య కాలంలో "ఇందిరా క్రాంతి పథం" ద్వారా వడ్లు కొనుగోలు చేయుచున్నందున, గ్రామం లోనే వడ్లు విక్రయించుచున్నారు, మరి కొంత మంది రైతులు నేరుగా మిల్లులలోనే అమ్ముకొనుచున్నారు. గ్రామం లో వడ్లు మాత్రమే కాకుండా, పత్తిపంటలు, మిర్చి పంటలు, పెసర్లు, కందులు, వేరుశనగ, మొక్కజొన్న, కాయకూరలు కూడ పండించుచున్నారు మరియు బొప్పాయి, డ్రాగన్ ఫ్రూట్స్, మామిడి తోటలు, పండించడమే కాకుండా, గ్రామంలో ఈ మధ్య . రైతులందరు ఫామ్ ఆయిల్ తోటలు కూడా పెంచు చున్నారు.

**ఆర్థిక అంశాలు.**

మా యల్లంపేట నామంలో రైతులు, రైతు కూలీలు ఎక్కువగా ఉన్నారు. వీరంతా వ్యవ సాయంపై ఎక్కువగా ఆధారపడి జీవిస్తు న్నారు. మా గ్రామంలో రైతులు అనేక పంటలు పండిస్తుంటారు. ముఖ్యంగా వరి, జొన్న, పెసర, మిర్చి, ప్రత్తి, సజ్జలు, కందులు, బొబ్బెర్లు మొదలైన పంటలు పండిస్తున్నారు. ప్రస్తుతం మిర్చి, వరి, పత్తి, ఈ మూడు పంటలు రైతులు విరివిరిగా పండించడం జరుగుతుంది. అలాగే పై వాటితో పాటు మా ఎల్లంపేట గ్రామంలో మామిడి తోటలు, బొప్పాయి తోటలు, జామ తోటలు, నిమ్మ తోటలు మొదలైనవి గ్రామంలో పండించే తోటలు.

మా గ్రామంలో అనేక రకమైన వృత్తిపని వారు కల్గియున్నారు. చాకలి, వడ్రంగి, గౌడ, కుమ్మరి, మాదిగ, ప్రస్తుతం కొన్ని కులాల వాళ్ళు మాత్రమే వారి యొక్క వృత్తిని కొనసాగిస్తున్నారు. మిగత కులాల వాళ్ళు వేరే వృత్తులు చేస్తు జీవనం గడుపుతున్నారు. విద్యుత్ సౌకర్యం లేని రోజులలో వ్యవసాయం మెట ద్వారా ఎక్కువ చేసేవారు. బావులు, చెరువులు, కుంటలు, వాగులు ద్వారా ఎక్కవగా వ్యవసాయం చేసెవాళ్ళు.

వ్యవసాయంపై ఆధారపడని రోజులలో ఎక్కువగ ప్రతి వ్యవసాయ రైతు కూలీల ఇంట్లో పాడి పశువులు బాగ ఎక్కువగా ఉండేవి. అలాగే గొర్రెలు, బర్రెలు, ఆవులు కోళ్లు పెంపకం చాలా ఎక్కువగా ఉండేది. వీటిపైనే వీరి యొక్క జీవనం ఎక్కువగా ఆధాపడి వుండేది.

పాఠశాలలలో విద్యుత్ సౌకర్యం లేని రోజులలో పాఠశాల చాలా అందవికారంగా ఉండేది. కాని ప్రస్తుతం మా పాఠశాలకు 1985 సం॥ నుండి విద్యుత్ సౌకర్యం ఉంది. అలాగే మా గ్రామంలో వీధి దీపాల కాంతులతో ఊరు కలకలలాడుతు వుంటుంది. మ యుల్లంపేట గ్రామంలో వివిధ వృతులు మద్య మంచి సమన్వయం , మంచి బంధాలు, అనుబంధాలు కల్గియున్నారు. వివిధ వృత్తుల మధ్య చిన్న చిన్న వివాదాలు ఉన్నప్పటికి ప్రజలందు కలిసి మెలసి జీవనం కొనసాగిస్తు న్నారు. మా గ్రామంలో జీవన స్థితి గతులు చూసినట్లయితే ఒకప్పటికి ఇప్పటికి చాలా మార్పు రావడం అనేది చూస్తున్నారు. అది ఏమిటంటే ఒకప్పుడు గ్రామంలో ఎక్కువగ (కూలీలు) Labor పని మాత్రమే చేసే వాళ్లు, కాని ప్రస్తుతం ఎల్లంపేట గ్రామములలో లంబాడీలు తీజ్ పండుగ చాలా గ్రాండ్ గ సెలెబ్రేట్ చేసుకుంటున్నారు. SC లు దాటుడు పండుగ చేస్తారు. అలాగే కృష్ణష్టమి యాదవ కులసు ఈ పండుగ సమయం లో ఉత్సహం గ పాల్గొంటారు.

యల్లం పేట గ్రామము లో వివిధ మతస్థులు , కులస్థులు వున్నారు. వారిలో ఎక్కువ గ SC , BC జనాభా కలిగి వున్నారు. గ్రామం లో చరిత్ర తెలిసిన వయోవృద్ధులు చాలా మంది వున్నారు . వాళ్లలో తాళ్లపల్లి బిక్షం , గండి రోశయ్య , లింగరాజు కృష్ణయ్య, తాళ్లపల్లి సత్తయ్య,గాండ్ల కోటయ్య, తాళ్లపల్లి శ్రీహరి వున్నారు. దశరధ లింగారెడ్డి , భద్రయ్య తదితరులు వున్నారు. బ్రాహ్మణా సుబ్బయ్య మా గ్రామానికి పురోహితుడుగా వుండేవారు. నెమలి పూరి శ్రీహరి సర్పంచ్ లక్ష్మారెడ్డి.

**సామజిక అంశాలు:-** గ్రామం లో ప్రధానంగా హిందువులు, ముస్లిములు, క్రైస్తవులు ఉన్నారు వీరి మధ్య ఎటువంటి ఘర్షణలు లేవు. అన్ని మతాల వాళ్ళు స్నేహ పూర్వక , సోదర భావం తో కలిసిమెలిసి ఉంటారు మరియు హిందువులలో అగ్ర కులాలు రెడ్డి, చౌదరి, వెలమ, బ్రాహ్మణ, వైశ్యులు ఉన్నారు. వెనకబడిన తరగతులలో (BC) గౌడ్, యాదవ, కమ్మరి, కుమ్మరి, చారి, రజక, మంగలి వారు ఉన్నారు. ST లలో ప్రధానంగా లంబాడ వున్నారు. SC లలో మాల, మదిగ కులస్థులు ఉన్నారు. అన్ని కులాల వాళ్ళు కలిసి మెలిసి జీవిస్తున్నారు. సామజిక కులాలలో అక్షరాశ్యత శాతం తక్కువ గ వుంది. ప్రధానంగా వీరు కుల వృత్తుల పై ఆధారపడి జీవిస్తున్నారు. ప్రస్తుతం వీరియొక్క అక్షరాశ్యత లో శాతం పెరిగి వివిధ ప్రభుత్వ , ప్రైవేట్ రంగాలలో ఉద్యోగాలు చేస్తున్నారు. అయినప్పటికీ ప్రజల మధ్య మంచి సంబంధాలున్నాయి.

**సాంస్కృతిక అంశాలు:-** బతుకమ్మ పండుగ , బోనాల పండుగ, ముత్యాలమ్మ గంగమ్మ జాతర, భజన కీర్తనలు, లంబాడి తీజ్ పండుగ , SC లకు దాటుడు పండుగ , యాదవ కులాలకు సంబంధించి కృష్ణాష్టమి పండుగలను గ్రామం లో ప్రజలు ఉత్సహంగా జరుపుకుంటారు మరియు ఇతర మతస్థులు ముస్లిం లు బక్రీద్, రంజన్ మరియు క్రైస్తవులు క్రిస్మస్ పండుగలు జరుపుకుంటారు. గ్రామం లోని ప్రజలు సోదర భావం తో కులమాత భేదం లేకుండా అన్ని పండుగలను ఆదరిస్తారు. ప్రాచీన కాలం నాటి సింధు నాటకాలు , వీధి బాగోతాలు , మూళ్ళ కథలు , మల్లన్న కథలు , బుర్ర కథలు మా గ్రామం లో జరుపుకొనే సాంస్కృతిక వేడుకలు.

**తెలంగాణ ఉద్యమం - పునర్నిర్మాణం:-**

తెలంగాణ తొలి దశ ఉద్యమంలో కమ్యూనిస్టులు బాగా పోరాడి , తెలంగాణ వాదాన్ని ప్రజలోకి తీసుకెళ్లారు. మలిదశ ఉద్యమంలో, సకల జనులు తెలంగాణ ఉద్యమం లో పాల్గొని విజయవంతం చేసారు. తెలంగాణ వచ్చిన తరువాత గ్రామంలో మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ ద్వారా త్రాగునీరు , సాగునీరు ప్రజలకు అందినాయి మరియు గ్రామం లో రైతువేదిక , స్మశానవాటిక , పల్లెప్రకృతి వనం నిర్మించటం జరిగింది. ప్రజలు మంచి సౌకర్యాలతో, పాడి పంటలతో సంతోషంగా జీవనం కొనసాగిస్తున్నారు.